# 51. (125)

"నా ప్రాణము మౌనముగా నుండక నిన్ను కీర్తించునట్లు ....
మార్చి యున్నావు" కీర్తన 30:11.

పల్లవి: ఓ నా హృదయమా పాడుమా క్రొత్త గీతం ప్రభునకే యెంతో
ఆనందం వర్ణింపజాల యెంతో ప్రభుప్రేమ హృదయమా పాడుమా

1. క్రీస్తునందు స్వాస్థ్యము చేసె – తన సంకల్పం అద్భుతమది
   భూమి పునాదులు వేయక మునుపే – ఏర్పరచుకొనెను
   హృదయమా పాడుమా ॥ఓ నా॥

2. క్రీస్తునందు నన్ను క్షమించి – రక్తము కార్చి కడిగెను నన్ను
   విడిపించి నన్ను నీతిగా తీర్చి – పవిత్ర పరచెను
   హృదయమా పాడుమా ॥ఓ నా॥

3. క్రీస్తులో నన్ను దరికి పిల్చి – చేర్చి వ్యక్తిగ జేయ
   కూల్చెను ప్రభు ఆ మధ్యపు గోడ – కోరి చేరియుండెను
   హృదయమా పాడుమా ॥ఓ నా॥

4. క్రీస్తులో యున్న యేశిక్ష లేదు – స్వాతంత్ర్యము క్రీస్తు నందే
   క్రీస్తే పరమున కూర్చుండబెట్టి – క్రొత్త సృష్టిగ జేసె
   హృదయమా పాడుమా ॥ఓ నా॥

5. క్రీస్తులో దొరికే ఆశీర్వాదం – శాంతి ఆనందం దొరికెను మనకు
   క్రీస్తు మహిమ జయమునకై పిలిచె – హల్లెలూయ పాటను
   హృదయమా పాడుమా ॥ఓ నా॥